## ఎన్నికల చిత్రాలు..



గురువారం పోలింగ్ ముగిసిన అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న జూబ్లీహిల్స్ ఎన్నికల ఇన్‌చార్జి కట్టెల శ్రీనివాస్ యాదవ్



రహ్మత్ నగర్ డివిజన్ కార్మిక నగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న 80 ఏండ్ల వృద్ధురాలు



ఎర్రగడ్డ డివిజన్‌లో ఓటుహక్కును వినియోగించుకున్న మహిళలు



శ్రీనగర్ కాలనీలో ఓటు హక్కు వినియోగించుకున్న ఆర్థోపెడిక్ డాక్టర్ టి.దశరథరామరెడ్డి

## బాక్సుల్లో భద్రంగా..



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్ ముగిసిన అనంతరం గురువారం ఎన్నికల సిబ్బంది పోలింగ్ బూత్‌ల నుంచి బ్యాటెల్, కంట్రోల్ (బీయూ,సీయూ) యూనిట్లను తరలించారు. జూబ్లీహిల్స్ 61 డీఆర్‌సీ సెంటర్ ఏర్పాటుచేసిన యూసుఫ్‌గూడలోని కోట్లవిజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంకు ఆయా ఎన్నికల సామగ్రిని భద్రంగా తరలించారు.

**– జూబ్లీహిల్స్, నవంబర్ 30**





బోరబండ నాట్కో స్కూల్ వద్ద ఓటువేసిన గుర్తు చూపుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్



మధురానగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య రావు

# జూబ్లీహిల్స్‌లో పోలింగ్ ప్రశాంతం

### మధ్యాహ్నం వరకు మందకొడిగా పోలింగ్.. ఆ తర్వాత కిక్కిరిసిన పోలింగ్ స్టేషన్లు..

జూబ్లీహిల్స్, నవంబర్ 30 : తెలంగాణ శాసనసభకు గురువారం నిర్వహించిన ఎన్నికలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రశాంతంగా జరిగాయి. ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నంకు ఊపందుకుంది. జూబ్లీహిల్స్‌లో 329 పోలింగ్ బూత్‌ల స్థానంలో 28,270 మంది ఓటర్లు పెరగడంతో 1600 చొప్పున 6 పోలింగ్ బూత్‌లను పెంచిన అధికారులు.. అనంతరం 1500 మంది ఓటర్ల చొప్పున పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. దీంతో 23 ఆక్సిలరీ పోలింగ్ బూత్‌లు పెరగడంతో జూబ్లీహిల్స్‌లో 352 పోలింగ్ స్టేషన్‌లలో పోలింగ్ నిర్వహించారు. ఉదయం మొదటి రెండు గంటల్లో 14.32 ఓటింగ్ శాతం నమోదుకాగా మధ్యాహ్నం ఒంటి గంట వరకు 21.98 పోలింగ్ శాతం మాత్రమే నమోదయ్యింది. మధ్యాహ్నం వరకు మందకొడిగా సాగిన పోలింగ్ చివరి రెండు గంటలలో ఊపందుకుంది. దీంతో సాయంత్రం 5 దాటినా పలు పోలింగ్ స్టేషన్లలలో ఓటర్లు బారులు తీరారు. దీంతో పోలింగ్ ప్రక్రియ రాత్రి వరకు కొనసాగిందని ఎన్నికల అధికారులు తెలిపారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దాదాపు 44.2శాతం ఓటింగ్ నమోదయిందని అధికారులు తెలిపారు. ఆయా పోలింగ్ బూత్‌లలో ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు పోలిం గ్ ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు. సీపీ సందీప్ శాండిల్య, డీసీపీ జోయల్ డేవిస్‌ల ఆదేశాలతో జూబ్లీహిల్స్ ఏసీపీ హరిప్రసాద్, వివిధ విభాగాల పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 352 పోలింగ్ స్టేషన్‌లలో 151 సమస్యాత్మక పోలింగ్ బూత్‌లు ఉన్నా ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

***వెంగళరావునగర్, రహ్మత్‌నగర్, శ్రీనగర్‌కాలనీ డివిజన్‌లలో ..***

వెంగళరావునగర్, నవంబర్ 30 : వెంగళరావునగర్, రహ్మత్‌నగర్, శ్రీనగర్‌కాలనీ డివిజన్‌లలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. బస్తీల్లో ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరా రు. కాలనీల్లో మాత్రం ఓటర్లు ఓటు వేసేందుకు ఆసక్తి చూపలేదు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ సాయంత్రానికి ఊపందుకుంది. సాయంత్రం 5 గంటల తర్వాత లైన్‌లో 5 గంటల్లోపు నిల్చున్న వారందరికీ ఓటింగ్‌కు అధికారులు అనుమతి ఇచ్చారు. వయోవృద్ధులు, వికలాంగులు కూడా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

– వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య మధురానగర్‌లోని పోలింగ్ కేంద్రంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళిని ఆమె ఎప్పటికప్పుడు పరిశీలించారు. ఎన్నికల్లో జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం తథ్యమని ఆమె పేర్కొన్నారు. మూడోసారి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

***బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో ..***

ఎర్రగడ్డ, నవంబర్ 30: బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కీలక ప్రాంతాల్లో ముం దు జాగ్రత్తగా ప్రత్యేక పోలీసు బలగాలను మోహరింపజే యడం జరిగింది. ఎక్కువ సంఖ్యలో పోలింగ్ బూత్‌లున్న బోరబండ డివిజన్‌లోని నాట్కో ప్రభుత్వ పాఠశాల, స్వరాజ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద, ఎర్రగడ్డ డివిజన్‌లోని డాన్‌బాస్కో స్కూల్‌వద్ద సాయుధ పోలీసు బలగాలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఆయా ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఉన్నవారిని దూరంగా పంపించారు. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఈ రెండు డివిజన్లలోని వివిధ పోలింగ్ స్టేషన్లను సందర్శించి.. పోలింగ్ సరళి తెలుసుకున్నారు.




రహ్మత్‌నగర్ డివిజన్, బ్రహ్మశంకర్ నగర్‌లోని ఓటింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



యూసుఫ్‌గూడలో మొదటిసారి ఓటు వేసిన యువతులు సాయిప్రియ, చరితలతో బీఆర్ఎస్ నేత గీతాగౌడ్



బోరబండ స్వరాజ్‌నగర్‌లో ఓటేసి చూపిస్తున్న స్థానికులు



రహ్మత్‌నగర్ సెయింట్ సాల్మన్ స్కూల్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



బోరబండ నాట్కో స్కూల్ పోలింగ్ బూత్‌లో ఓటరు గుర్తింపు కార్డు చూపుతున్న మహిళలు